సాక్షి
పార్వతీపురం మన్యం

సోమవారం । 1 । జనవరి । 2024



దినేష్



భార్గవి

జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో ఇద్దరికి పతకాలు

నెల్లిమర్ల రూరల్: అరుణాచల్‌ప్రదేశ్‌లోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీలో డిసెంబర్ 28 నుంచి జరుగుతున్న ఐడబ్ల్యూఎల్ఎఫ్ జాతీయ స్థాయి యూత్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో మండలంలోని కొండవెలగాడ వెయిట్ లిఫ్టింగ్ జిమ్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు సత్తా చాటారు. 67 కేజీల విభాగంలో పోటీలో పాల్గొన్న దినేష్ స్నాచ్‌లో 108 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 108 కిలోలు... మొత్తంగా 132 కిలోల బరువును ఎత్తి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. మరో క్రీడాకారిణి బెల్లాన భార్గవి 40 కేజీల విభాగంలో వెండి పతకం దక్కించుకుంది.



● కోటి ఉషస్సుల కొత్త వత్సరం

కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో కోటి ఉషస్సులు నింపాలని ఆకాంక్షిస్తూ నగరంలోని బాబామెట్టలోని వరలక్ష్మి నాట్యాలయ విద్యార్థినులు నూతన సంవత్సరానికి ఆదివారం అర్ధరాత్రి ఇలా దీపపు వెలుగులతో స్వాగతం పలికారు. ప్రజలంతా నిత్య నూతనంగా సంతోష సంబరాలతో ఉండాలని ఆకాంక్షించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం

న్యూస్‌రీల్

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

● డీఐజీ హరికృష్ణ



విలేకరులతో మాట్లాడుతున్న డీఐజీ హరికృష్ణ

కొమరాడ: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు డీఐజీ ఎస్.హరికృష్ణ అన్నారు. కొమరాడ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆదివారం సందర్శించారు. స్టేషన్‌లో పలు రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో నక్సల్స్ ప్రభావం లేదని, గిరిశిఖర గ్రామాల్లో ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా చేపట్టిందన్నారు. రహదారి సౌకర్యంతో పాటు గిరి శిఖరాల్లో సెల్ టవర్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, మద్యం అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఏఓబీ సరిహద్దు గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ ఉందన్నారు. ఆయన వెంట మన్యం ఎస్పీ విక్రాంత్‌పాటిల్, డీఎస్పీ మురళీధరన్, పార్వతీపురం సీఐ స్వామినాయుడు, ఎస్ఐ నీలకంఠేశ్వరరావు ఉన్నారు.

సాలూరులో..

సాలూరు: సాలూరు రూరల్ పోలీస్‌స్టేషన్, సర్కిల్ ఆఫీస్‌ను డీఐజీ హరికృష్ణ ఆదివారం తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏఎస్పీ సునీల్ షరన్ ఉన్నారు.

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకు మేలు

● ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రేగిడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు అని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. మండలంలోని ఖండ్యాం గ్రామంలో ఆదివారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు తొలుత ప్రభుత్వ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేసిందని గుర్తుచేశారు. గతంలో టీడీపీ చేయలేమని చేతులెత్తేసిన సంక్షేమాన్ని ప్రజలు ముందుకు తీసుకువచ్చిందన్నారు. అన్ని వర్గాల్లోని ప్రజలకు లబ్ధి జరిగేలా సంక్షేమ పథకాలు రూపొందించి, అమలు చేయడం జరుగుతోందన్నారు. అన్ని ప్రాంతాలతో పాటు అన్ని వర్గాల వారు అభివృద్ధి సాధించాలన్నదే సీఎం జగనన్న ధ్యేయమని, అదే దిశగా ఆయన పాలన కొనసాగుతోందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే పథకాలు అందించడం జరుగుతోందన్నారు. వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు వావిలపల్లి జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన వత్సరం వెలుగులు నింపాలి



● కలెక్టర్ నిషాంత్‌కుమార్

పార్వతీపురం: జిల్లా ప్రజలకు కలెక్టర్ నిషాంత్ కుమార్ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఏడాదిలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు మరింత ముందుకు సాగేందుకు దోహదం చేయాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించి నూతన సంవత్సరంలో జిల్లా ప్రగతి పథంలో పయనించేందుకు తోడ్పాడాలని కోరారు.



● ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

సాలూరు: నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర ఆకాంక్షించారు. తన స్వగృహంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో సరికొత్త ఉషస్సులు నింపాలని పేర్కొన్నారు.

మన్యంలో ప్రగతి ఉషస్సులు

- రహదారులు, ప్రాధాన్యత భవనాల శతశాతం నిర్మాణమే లక్ష్యం
- 2024లో అభివృద్ధి వైపు మరింతగా అడుగులు
- ఈ నెల 3 నుంచి అవ్వాతాతలకు రూ.3000 పింఛన్

పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటు తరువాత ప్రగతి ఉషస్సులు వీస్తున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయిస్తుండడంతో ప్రజల జీవితాల్లో వెలుగులు విరబూస్తున్నాయి. దీంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

పార్వతీపురం టౌన్: కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని ప్రజలు ఆకాంక్షిస్తుంటారు. గతించిన కాలం మిగిల్చిన తీపి, చేదు అనుభవాలే పునాదిగా నూతన సంవత్సరం తమకు మరింత మేలు చేకూరాలని కోరుకుంటారు. గడిచిన కొన్నేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు నవ జీవనాన్ని అందిస్తున్నాయి. 2022లో జిల్లాల ఆవిర్భావం తరువాత జిల్లాలో ప్రగతి దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. ఇంతవరకూ జరిగిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ.. ఆవిర్భావం అనంతరం ఏర్పడిన జిల్లాలో 2023 సంవత్సరంలో అభివృద్ధి, ప్రగతి, మౌలిక సదుపాయాల కల్పన మెండుగా జరిగింది. కొత్త సంవత్సరం కూడా మరింత మేలు చేసి, తమ ఆశలను సాకారం చేయాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. అదే ఆకాంక్షతో నూతన సంవత్సరం 2024కు స్వాగతం పలికారు.



నిర్మాణ దశలో ఉన్న సీతంపేట మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం కొత్త పుంతలు

- కొత్త సంవత్సరంలో జిల్లా ప్రగతి సరికొత్త పుంతలు తొక్కనుంది.
- రబీలో 78 వేల ఎకరాల్లో అన్నదాతలు సేద్యానికి సిద్ధమయ్యారు. రూ.400 కోట్ల మేర రుణాలు అందించి ప్రోత్సహించనున్నారు.
- జిల్లా కేంద్రం పార్వతీపురం, సీతంపేటలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు రూ.145 కోట్లతో నిర్మాణం ఇప్పటికే చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న ఈ భవన నిర్మాణాలు కొత్త సంవత్సరంలో పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు.
- నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకం కింద జిల్లాలో 27,142గృహాలు మంజూరు కాగా ఇంతవరకు 12,500 గృహ నిర్మాణాలు పూర్తయ్యాయి. పీఎంఏవై గ్రామీణ్ పథకం కింద మరో వెయ్యి గృహాలు పూర్తయ్యాయి. 2024లో ఇళ్ల నిర్మాణాలను శత శాతం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు.
- ప్రాధాన్యత భవనాల పనుల్లో గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్ల భవన నిర్మాణాలు 68 శాతం పూర్తి కాగా.. 2024వ సంవత్సరంలో పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించారు.
- సీతానగరం – బొబ్బిలి రహదారుల మధ్య వంతెన నిర్మాణ పనులు రూ.12.50కోట్లతో 80 శాతం పనులు పూర్తయ్యాయి. 2024లో వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీతానగరం మండలం గెడ్డలుప్పి బగ్గందరవలస గ్రామాల మధ్య సువర్ణముఖి నదిపై వంతెన నిర్మాణం పూర్తయింది. అప్రోచ్ రోడ్డు పూర్తి చేసి 2024లో అందుబాటులోకి తీసుకురానున్నారు.
- కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణ పనులు 105 ఎకరాల్లో రూ.190 కోట్ల నిధులతో 85 శాతం పనులు పూర్తి చేశారు. 2024లో కళాశాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు.
- జిల్లాలో వైఎస్సార్ చేయూత నాల్గవ విడతలో 77,995 మందికి రూ.146.39కోట్లు పంపిణీ జరగనుంది. వైఎస్సార్ ఆసరా పథకం కింద జనవరి 23 నుంచి 16,664 స్వయం సహాయక సంఘాలకు రూ.94.95 కోట్లు పంపిణీకి చర్యలు చేపట్టారు.
- జలజీవన్ మిషన్ కింద 40వేల గృహాలకు ఇంటింటికి కుళాయిలు వేయగా.. మిగిలిన లక్ష్యాన్ని 2024లో శతశాతం పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు.

పింఛన్‌దారుల్లో ఆనందం

ఎన్నికల సమయం నాటికి ఉన్న రూ.2 వేల పింఛన్ దశల వారీగా పెంచుకుంటూ పోతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను నెరవేర్చుకున్నారు. రూ.2,750 ఉన్న పింఛన్‌ను ఈ జనవరి నుంచి రూ.3000కి పెంచి పంపిణీ చేయనున్నారు. పెరిగిన పింఛన్‌తో లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నూతన సంవత్సరం కానుకగా పెరిగిన పింఛన్ పంపిణీకి జిల్లా యంత్రాంగం సన్నద్ధమైంది. అర్హులందరికీ విడతల వారీగా పింఛన్ పెంచుతామన్న హామీ మేరకు జనవరి 3 నుంచి రూ.3వేలు పింఛన్ పెంచి లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం వృద్ధులు 80,031 మందికి రూ.22 కోట్లు అందిస్తున్నారు. రూ.3వేలు పింఛన్ పెంచడంతో జిల్లా వ్యాప్తంగా రూ.24 కోట్లు అందించనున్నారు.



85 శాతం పనులు పూర్తయిన గిరిజన ఇంజినీరింగ్ కళాశాల

మహిళలు, బాలల రక్షణపై ప్రత్యేక దృష్టి



కొత్త ఏడాదిలో మహిళలు, బాలల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించనున్నాం. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీసులను మరింత అప్రమత్తం చేస్తాం. డ్రగ్స్, గంజాయి వంటి వాటిపైనా ఫోకస్ పెడుతున్నాం. సారాపై ఉక్కుపాదం మోపి తుదముట్టించేలా ఎస్ఈబీ అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. పోలీసులు అందరూ బాగా పని చేస్తున్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నాం. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

– విక్రాంత్ పాటిల్, ఎస్పీ, పార్వతీపురం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నవరత్నాల పథకాలను అర్హులందరికీ అందేలా చూస్తాం. జిల్లాలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారు. అన్నింటా అనుకున్న లక్ష్యాలు సాధించారు. ఉపాధి హామీ పథకం అమలులో జిల్లా నూరు శాతం కంటే ఎక్కువగా లక్ష్యాలు సాధించింది. జగనన్న సర్వే, ఆరోగ్య సురక్ష, గృహ నిర్మాణ రంగంలో కూడా అనుకున్న మేర ముందంజ వేయగలిగాం. 2024లో మరింత కృషి చేసి రాష్ట్రంలోనే జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికార యంత్రాంగం సహాయంతో పని చేస్తాం. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

– నిషాంత్ కుమార్, కలెక్టర్, పార్వతీపురం మన్యం

2023.. అభివృద్ధిలో చెరగని ముద్ర

- ఉమ్మడి విజయనగరం జిల్లా చరిత్రలో సువర్ణ అధ్యాయం
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రత్యేక ప్రాధాన్యం
- శరవేగంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం
- సాకారమైన చిరకాల స్వప్నం విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల
- సాలూరు నియోజకవర్గంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం
- మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎంతైనా అవసరం
- 2024 సంవత్సరంలో ప్రజలదే కీలక నిర్ణయం
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

సాక్షి ప్రతినిధి, విజయనగరం: '2024 నూతన సంవత్సరంలో అడుగుపెట్టాం. గడిచిన 2023 సంవత్సరం ఉమ్మడి విజయనగరం జిల్లా చరిత్రలో చెరగని ముద్ర వేసింది. ఇదొ క సువర్ణాధ్యాయమనే చెప్పాలి. అభివృద్ధిలో వెనుకబడిన, వలసల జిల్లాగా ముద్ర పడిన ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో వరాలు అందించారు. ఆయన పాలనలో ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో అదే పంథా కొనసాగితే పేదరికమనే వలయం నుంచి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలు గట్టెక్కుతాయి. అందుకు మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే రావడం ఎంతైనా అవసరం. గతంలో కేంద్ర పదవులనూ చేపట్టినా ఈ ప్రాంత టీడీపీ నాయకులెవ్వరూ చేసింది శూన్యం. అందుకే 2024 సంవత్సరంలో రానున్న ఎన్నికల్లో ప్రజలదే కీలక నిర్ణయం. 2023 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2024 కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వాధికారులకు శుభాకాంక్షలు' అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. విజయనగరంలోని జెడ్పీ సమావేశ మందిరంలో మీడియాతో ఆదివారం మాట్లాడారు. విజయనగరం జిల్లాను అంతర్జాతీయ స్థాయి కి తీసుకెళ్లేలా ప్రపంచ పటంలో పెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కేంద్రం నుంచి అనుమతులన్నీ తీసుకొని, అడ్డంకులన్నీ పరిష్కరించిన తర్వాతే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆయన శంకుస్థాపన నిర్వహించడం 2023లో కీలక పరిణామమని చెప్పారు. అక్కడ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. గతంలో అత్యవసర వైద్యానికి నోచుకోని ఈ ప్రాంత ప్రజల మద్దతుతోనే టీడీపీ నాయకులు కేంద్ర స్థాయి పదవులు అనుభవించినా జిల్లాకు చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లో రూ.500 కోట్లతో విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేసిన జగన్‌మోహన్‌రెడ్డే 2023 సంవత్సరంలో ప్రారంభించడమూ విశేషమన్నారు. గిరిజనులకు చేరువగా సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని సాకారం చేస్తున్నారని చెప్పారు. అవసరమైన భూసేకరణ పూర్తి చేసి, మౌలిక వసతులన్నీ కల్పించి 2023లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. జంఝావతి, పెద్దగెడ్డ ప్రాజెక్టులతో పాటు ఉత్తరాంధ్రకే తలమానికైన తోటపల్లి ప్రాజెక్టునూ పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాదిరిగానే ఆయన కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారని చెప్పారు. అధికారం చేపట్టినప్పటి నుంచి విప్లవాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఉమ్మడి విజయనగరం జిల్లాకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నారని వివరించారు. 34 రకాల సంక్షేమ కార్యక్రమాలతో 2023 సంవత్సరంలో రూ.35వేల కోట్లకు పైగా ప్రజలకు నేరుగా అవినీతికి ఆస్కారం లేకుండా ప్రయోజనం చేకూరిందన్నారు. 2023లోనే కంటకాపల్లి వద్ద రైల్వే ప్రమాదం జరిగినప్పుడు వెనువెంటనే స్పందించారని, బాధిత కుటుంబాలకు తక్షణమే పరిహారం మంజూరు చేశారని చెప్పారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

హామీలన్నీ శత శాతం అమలు

కొత్త సంవత్సరం 2024 ఎంతో కీలకమైందని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. మూడే మూడు నెరవేర్చితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ శతశాతం పూర్తి అవుతాయని చెప్పారు. పింఛను రూ.3వేలకు పెంచి, లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని జనవరి 3వ తేదీన సీఎం ప్రారంభిస్తారని వెల్లడించారు. నాలుగో విడత వైఎస్సార్ ఆసరా జనవరి 23న, వైఎస్సార్ చేయూత ఫిబ్రవరి 5న నిర్వహిస్తారని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా ఓటు వేసి మళ్లీ తెచ్చుకోవాలని, జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

హ్యాపీ న్యూ ఇయర్

వీరఘట్టం: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలకు అంతా మంచే జరగాలని, వారి ఆకాంక్షలు నెరవేరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచించారు.



వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

వైఎస్సార్‌సీపీ మండల కమిటీలను పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ప్రకటించింది. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నూతన కమిటీలను ఎంపిక చేసినట్లు పేర్కొంది. ఎంపికైన వారంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు పాముల పుష్పశ్రీవాణి, విశ్వాసరాయి కళావతి, పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం శక్తివంచన లేకుండా శ్రమిస్తామన్నారు.

- **పాలకొండ:** పట్టణ పార్టీ అధ్యక్షుడిగా వెలమల మన్మథరావు, ఉపాధ్యక్షులుగా కడగల రమణ, యందవ మరియదాస్, జనరల్ సెక్రటరీలుగా ఎద్దు లిల్లీ పుష్పనాథం, పాలవలస దవళేశ్వరరా వు, నీలాపు శ్రీనివాసరా వు, కోశాధికారిగా తుమ్మగుంట ఉమా మహేశ్వరరా వు, కార్యదర్శిలుగా కిల్లారి మోహన్, దుప్పాడ పాపినాయుడు, కోరాడ సూర్యనారాయణ, దుంపల రమేష్‌బాబు, ముద్దాడ చక్రవర్తితో పాటు పలువురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమితులయ్యారు.
- **పాలకొండ రూరల్:** మండల అధ్యక్షుడిగా కనపాక సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులుగా బూరాడ లక్ష్మీకుమారి, చింత సంఘంనాయుడు, జనరల్ సెక్రటరీలుగా లంక చంద్రమౌళీశ్వరరావు, మజ్జి నవీన్‌కుమార్, ఆరిక నారాయణరావు, కోశాధికారిగా వంజరాపు కొండలరావు, కార్యదర్శులుగా శాసపు రాజగోపాలరావు, మిర్తివాడ సంఘంనాయుడు, సింగంవలస విజయ్‌కుమార్, లావేటి శ్యామ్‌సుందరరావు, దుప్పాడ కళావతి నియమితులయ్యారు.
- **వీరఘట్టం:** మండల అధ్యక్షుడిగా దమలపాటి వెంకటరమణనాయుడు, ఉపాధ్యక్షులుగా పాట్నా రులక్ష్మణరావు, చందక వెంకటరమణ, జనరల్ సెక్రటరీలుగా దేవకివాడ భుజంగరావు, ఉదయాన అమ్మాజీరావు, బౌరోతు రాజశేఖర్, ట్రెజరర్‌గా మెరుగుల చంద్రమౌళీశ్వరరావు, సెక్రటరీలుగా జలుమూరు అమర్‌నాథ్, వావిలపల్లి సన్యాసినాయుడు, బత్తుల అప్పలనాయుడు, సాధు గోవిందరావు, సైల సుహాష్, పలువురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమితులయ్యారు.
- **సీతంపేట:** మండల ప్రెసిడెంట్‌గా జి.సుమిత్రా రావు, ఉపాధ్యక్షులుగా వెంకునాయుడు, ఎస్.గోపాల్, జనరల్ సెక్రటరీలుగా ఎస్.సాయికుమార్, ఎ.రాంబాబు, ఎస్.చెంచయ్య, ట్రెజరర్‌గా ఎం.కేశవ, సెక్రటరీలుగా ఎస్.బొడ్డయ్య, ఎస్.మోజేషు, జి.సురాపాణి, ఎస్.కృష్ణ, హెచ్.రవి నియమితులయ్యారు.
- **భామిని:** మండల అధ్యక్షుడిగా తోట సింహాచలం, ఉపాధ్యక్షులుగా కిల్లారి ఫాల్గుణరావు, పత్తిక సింహాచలం, ప్రధాన కార్యదర్శులుగా విశ్వనాథ పట్నాయక్, బోడాల చిన్నయ్యదొర, దామోదర కంఠయ్య, కోశాధికారిగా రొక్కం రమేష్, సెక్రటరీలుగా పిన్నింటి హరిబాబు, పాందర అప్పన్న, భైరి త్రినాథ్, ప్రహ్లాద గౌడో, సాసుపిల్లి విశ్వనాథంలను నియమించారు.
- **కురుపాం:** మండల అధ్యక్షుడిగా ఇంటికుప్పల గౌరీశంకరరావు, ఉపాధ్యక్షులుగా వెలమల బంగారునాయుడు, బిడ్డిక అన్నాజీరావు, జనరల్ సెక్రటరీలుగా రేవు సత్తిబాబు, ఎ.మురళి, కుంబిరిక మధుసూదనరావు, ట్రెజరర్‌గా గవర విజయ్‌చంద్రశేఖర్, కార్యదర్శులుగా ఆరిక రంగారావు, శెట్టి నాగరాజు, ఇంటకుప్పల రామకృష్ణ, గులిపిల్లి రాజారావు నియమితులయ్యారు.
- **గుమలక్ష్మీపురం:** మండల అధ్యక్షుడిగా కుంబురు దీనమయ్య, ఉపాధ్యక్షులుగా బొత్తాడ గౌరీశంకరరావు, తోయక మాధవరావు, జనరల్ సెక్రటరీలుగా నిమ్మక శేఖర్, తోయక గోపాల్, నిమ్మక లక్ష్మణరావు, ట్రెజరర్‌గా కొండగొర్రి అప్పారావు, సెక్రటరీగా పత్తిక తిరుపతిరావు, తాడింగి పాపారావు, అడ్డాకుల చిన్నారావు, మండంగి కళావతి, తాడింగి మిన్నారావు నియమితులయ్యారు.
- **కొమరాడ:** మండల అధ్యక్షుడిగా ద్వారపురెడ్డి జనార్దననాయుడు, ఉపాధ్యక్షులుగా మరడాన సింహాచలం, దత్తి మురళీకృష్ణ, జనరల్ సెక్రటరీలుగా పప్పల గోపాలకృష్ణ, నందిగాన ప్రసాదరావు, నాగిరెడ్డి బలరాంనాయుడు, టెజరర్‌గా చోడి ఆనందరావు, సెక్రటరీలుగా సిల్లా సింహాచలం, చింతాడ శ్రీనివాసరావు, మాలుపతుల తిరుపతిరావు, గంటేడ సింహాచలం, అంబటి తిరుపతిరావు నియమితులయ్యారు.
- **జియ్యమ్మవలస:** మండల అధ్యక్షుడిగా మూడడ్ల గౌరీశంకరరావు, ఉపాధ్యక్షులుగా సీమల బాబూ భువనమోహనరావు, నిమ్మక గణేష్, జనరల్ సెక్రటరీగా రెడ్డి రవికుమార్, అల్లు ఈశ్వరరావు, పాలవలస శివన్నాయుడు, ట్రెజరర్‌గా మజ్జి జగన్మోహన్, సెక్రటరీలుగా తట్టికోట రాంబాబు, గుంట్రెడ్డి శ్రీనివాసరావు, సింహాచలం, కోడూరు భానుమూర్తి, దత్తి శంకరరావు నియమితులయ్యారు.
- **గరుగుబిల్లి:** మండల అధ్యక్షుడిగా ఉరిటి రామారావు, ఉపాధ్యక్షులుగా జాగాన తిరుపతిరావు, గులిపల్లి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీలుగా పట్టా లక్ష్మణరావు, రౌతు రామినాయుడు, బోను చంద్రశేఖరరావు, ట్రెజరర్‌గా తెర్లి ఎల్లంనాయుడు, కార్యదర్శులుగా బాణాల సురేష్, గొట్టాపు త్రినాథ, నల్ల శ్రీరాములునాయుడు, దేవాతి జోజి, పుష్పాల సత్యం నియమితులయ్యారు.

అద్దెకు ఐటీడీఏ షాపులు

సీతంపేట: స్థానిక సామాజిక భవనం ఎదురుగా నిర్మించిన షాపులను అద్దెకు ఇవ్వనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. నెలకు రూ.4000 అద్దె ప్రాతిపదికన, గుడ్‌విల్ కింద రూ.లక్ష డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల గిరిజన అభ్యర్థులు ఈ నెల 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9392917692కు ఫోన్ చేయాలన్నారు.

ఆర్తులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

వీరఘట్టం: సీఎం సహాయనిధి ఆర్తులకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భామిని మండలం బురుజోలకు చెందిన అల్లు మోహన్ కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మృతుడి తండ్రి రామ్మూర్తికి అందజేశారు. కార్యక్రమంలో భామిని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు తోట సింహాచలం, బి.ధర్మారావు, బి.ప్రసాదరావు, బురుజోల సర్పంచ్ పత్తిక సింహాచలం, గేదెల మోహనరావు తదితరులున్నారు.

- **పాలకొండ:** పట్టణంలోని 15వ వార్డుకు చెందిన సతివాడ ఉష కుటుంబానికి ముఖ్యమంత్రి సహయ నిధి నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తుమ్మగుంట శంకరరావు, కడగల రమణ, తుమ్మగుంట జగదీష్, ముడిల సూర్యారావులు ఉన్నారు.



వీరఘట్టం: బాధిత కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే కళావతి



పాలకొండ: సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్

వరికుప్పలు దగ్ధం

గరుగుబిల్లి: మండలంలోని ఉద్దవోలులో ఆదివారం మధ్యాహ్నం జరిగిన జరిగిన అగ్ని ప్రమాదంలో ఎనిమిది ఎకరాలకు సంబంధించిన వరికుప్పలు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన గిడిజాల సాంబమూర్తి ఐదు ఎకరాలు, చీపురుపల్లి చినగోపీకి చెందిన మూడు ఎకరాల్లో వరికుప్పలు ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయి. వారిద్దరూ కౌలు రైతులు. పొలంలో వరిచేనుకోసి నూర్పు కోసం సిద్ధంగా ఉంచిన వరి దుబ్బులు అకస్మాత్తుగా జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తి గా దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదం జరిగిన విషయాన్ని పార్వతీపురం అగ్నిమాపక సిబ్బంది తెలియజేయగా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పంట పొలంలో ప్రమాదం జరగడంతో అగ్నిమాపక శకటం పొలంలోకి వెళ్లేందుకు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. ఈ ప్రమాదంపై రెవెన్యూ సిబ్బందికి తెలియజేయగా నష్ట నివేదికలను తయారుచేయాల్సి ఉంది. చేతికందిన పంట అగ్గి పాలు కావడంతో రైతులు లబోదిబో మంటున్నారు. అధికారులు పరిశీలించి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నారు.



కాలిపోయిన వరిదిబ్బలు

లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

పాలకొండ రూరల్: రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు నేటి నుంచి వచ్చే నెల 29 వరకు తమ లైఫ్ సర్టిఫికెట్‌ను స్థానిక సబ్‌ట్రెజరీ కార్యాలయంలో అందజేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకుడు కేవీ రమణ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పింఛనుదారులు తమ ఆధార్, పీపీఓ ఐడీ నంబర్, సీఎఫ్, ఎంఎఫ్ ఐడీ నంబర్, సెల్ నంబర్‌తో సహా పూర్తి సమాచారం అందించాలని సూచించారు.